జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 24-10-2025 పేజీలు : 9




## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

8

# ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం



కరీంనగర్ బ్యూరో : జిల్లాలో వానాకాలం సీజన్‌లో సాగైన వరిలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో సన్న రకం 3.30 మెట్రిక్ టన్నులు, దొడ్డురకం 70వేలు కొనుగోలు చేయాలని భావిస్తున్నారు. ధాన్యం కొనుగో లుకు జిల్లా వ్యాప్తంగా 334 కేంద్రాలను ఏర్పాటు చేస్తు న్నారు. అత్యధికంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 246 కేంద్రాలు, ఐకేపీ ద్వారా 85, హాకా ద్వారా 3 కేంద్రాలనుఏర్పాటు చేస్తున్నారు. వానా కాలం సీజన్‌లో 2,10,046 ఎకరాల్లో రైతులు వరి పం డిస్తున్నారు. ఇందులో సన్న రకం 1,89,945 ఎకరాల్లో, దొడ్డు రకం 20,101 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. మొత్తం సాగులో 90.43 శాతం సన్నరకం పంటనే సాగు చేయడం గమనార్హం. గతేడాది వానాకాలం సీజన్ కంటే సన్నరకం పంట 23 వేల ఎకరాల్లో అద నంగా సాగు చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో కోత ఆధారంగా కేంద్రాలను ఆరం భించాలని నిర్ణయించారు. ఈ కేంద్రాల్లో మద్దతు ధర లకు ధాన్యాన్ని విక్రయించనున్నారు. కామన్ రకం ధాన్యం క్వింటాలుకు రూ.2,369, ఫైన్ రకం ధర 2,389 రూపాయలుగా నిర్ణయించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, తేమ 17 శాతానికి మించకుండా తీసుక వచ్చిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించనున్నారు.

## ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాల్లో ఉండాలి

- పేద గర్భిణీ, పిల్లలను దత్తత తీసుకోవాలి, పౌష్టికాహారం అందించాలి
- సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేయించాలి-సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్
- సెర్ప్ ఉద్యోగులతో సమీక్ష-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల ప్రతినిధిఅక్టోబర్ -23 (ప్రజా జ్యోతి ): జిల్లాలోని ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాలో సభ్యురాలుగా ఉండాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. జిల్లాలోని సెర్ప్ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజరయ్యారు.

మిగతా 5లో...

## చివరి గింజ వరకు ధాన్యం కొనుగోళ్లు

**పభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి):** వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామంలో ప్యాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటామని స్పష్టం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ లో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 240 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని విప్ తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు.



## రైతులకు ఒక్క పైసా నష్టం లేకుండా చూడాలి

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**-రామడుగులో పలు కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

**రామడుగు, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** రైతులకు కట్టింగ్ చేయకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని రైతుకు ఒక్క పైసా కూడా నష్టం కలగకుండా చూడాలని కొనుగోలు కేంద్రం వద్ద చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులను ఆదేశించారు. రామడుగు మండలంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో గల కొక్కర కుంట, రంగ సాయి పల్లి, ఐకెపి ఆధ్వర్యంలో మోతే, దత్తోజిపేట, శ్రీరాములపల్లి, షా నగర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సత్యం గురువారం స్థానిక నాయకులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతుల దగ్గర నుండి ధాన్యం బస్తాలో కటింగ్ చేయకుండా చూడాలని అన్నారు. అలాగే రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మురళీకృష్ణ రెడ్డి, గోపాల్ రావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## రాజన్న సేవలో ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్

**వేములవాడ, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గరిమా అగ్రవాల్ గురువారందర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు స్వస్తి వాచకంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఇంచార్జి కలెక్టర్ దంపతులకు ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.



# మొదటి గింజ నుండి చివరి గింజ వరకే ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**-దళారులను నమ్మి మోసపోవద్దు -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**సుల్తానాబాద్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో గురువారం సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గతంలో సన్న వడ్లకు ఎప్పుడు కూడా బోనస్ ఇవ్వని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోని మాజీ మంత్రులు ప్రస్తుతం రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రైతుల సంక్షేమాన్ని పట్టని బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. పంటల మార్పిడి వల్ల సారవంతమైన భూములు తయారు అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. రైతులు పంటల మార్పిడి పై దృష్టి సారించాలని కోరారు. ఐకెపి సెంటర్ లో ఉన్న చోట్ల కూడా పిఎసిఎస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణు,, డి సి ఓ శ్రీమలా , డి ఎం శ్రీకాంత్, , డి ఎం ఓ ప్రవీణ్ , ఇన్చార్జి తాసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు వైస్ చైర్మన్ ఉస్తేం గణేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీష్ పన్నాల రాములు పడాల అజయ్ గౌడ్, సాయిరీ మహేందర్ దుగ్యాల సంతోషరావు బిరుదు కృష్ణ జైపాల్ రెడ్డి మింగని శ్రీనివాస్ తొర్రికొండ ప్రభాకర్ బండారి రమేష్ అమీర్ శెట్టి రాజలింగం పలువురు జిల్లా అధికారులు, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# చిత్రలేఖనంలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

**- విద్యార్థులకు డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ అభినందన**

**వేములవాడ, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి):**
ఇటీవల ఈనాడు ప్రతిభ పాటవ పోటీలలో చిత్రలేఖనము అంశంలో వేములవాడ పట్టణములోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కే అక్షర (9వ తరగతి) మొదటి బహుమతి, కట్టా సహజ (7వ తరగతి) రెండవ బహుమతి, పేరాల లాస్యశ్రీ (8వ తరగతి) మూడవ బహుమతినీ గెలుపొందారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాలల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ, కృష్ణవేణి పాఠశాలల జోనల్ మేనేజర్ సంపత్ రావులు అభినందించారు. డైరెక్టర్ సన్నిధి వెంకటకృష్ణ మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తులో ఇంకా ఎన్నో బహుమతులను గెలవాలని ఆకాంక్షించారు. ఈ పోటీలను పాఠశాలలో నిర్వహించడంపై స్కూల్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.




# ఏఐటీయూసీ మహాసభ కరపత్రం ఆవిష్కరణ



**వేములవాడ, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణంలో ఈ నెల 26న జరిగే ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభ కరపత్రంను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు 26 వేల కనీసం వేతనం ఇస్తూ, రెగ్యులర్ చేయాలని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు ఇన్సూరెన్స్ చేయాలని, జిపిలో అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ వుండాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న స్థాపించిన నాటి నుండి రాష్ట్ర, కేంద్ర ఏఐటీయూసీ సహాయంతో జిల్లాలో అంగన్వాడీ, ఏఎన్ఎం, ఎన్హెచ్ఎం ఔట్ సోర్సిగ్, పవర్ లూం, బీడీ, దేవస్థానం, హమాలి, సివిల్ సప్లై, మున్సిపల్, రైతులు, రైతు కూలీలు, మధ్యాహ్నం భోజనం, అటెండర్స్, స్కావెంజర్ లాంటి అనేక రంగాల పోరాటాలు చేయడం, సాధించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అన్ని రంగాల కార్మికులు ఇట్టి 4వ మహాసభ ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అధ్యక్షులు అజ్జ వేణు, జీపీ జిల్లా కన్వీనర్ దుద్రపెల్లి రవీందర్, దేవయ్య, పరమేశ్వర్, గున్నయ్య, రాజయ్య, ఎల్లయ్య, వెంకటేష్, రమేష్, లక్ష్మన్, నాగరాజు, రాజనర్సు, రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ చేశాక పాసు బుక్కులు రాక నానా అవస్థలు

### -బి ఆవేద చెందుతున్న రైతులు

**ముస్తాబాద్: అక్టోబర్ 23( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో పాసు బుక్కులు రాక రైతులు నాన్న అవస్థలు ఆవేదన చెందుతున్నారని గూడెం గ్రామం బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాసరావు తెలిపారు, సందర్భంగా వారు తెలుపుతూ రైతులు రిజిస్ట్రేషన్ చేసుకుని గత నాలుగు నెలల నుండి పాసు



బుక్కులు రాకపోవడం వలన రైతులకు ఐకెపి లో వడ్ల కొనుగోలు కోసం ప్రస్తుతం రైతులు క్రాప్ లోను గాని ఆర్థిక అవసరాల కోసం లోన్ తీసుకో పరిస్థితి లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు,దయచేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇక్కడున్న నాయకులు ఈ రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్య అయినప్పటికీ మన ముస్తాబాద్ మండలంలో దాదాపు 500 నుంచి 800 మందికి పాస్ బుక్కులు రావడం లేదు కావున దయచేసి పాస్ బుక్కులు వెంటనే రైతులకు ఇప్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని మేము విజ్ఞప్తి చేస్తున్నారు.

# మరోసారి సిఐటియు నూతన మండల కమిటీ

### అధ్యక్షులుగా తాండ్ర అంజయ్య

**సుల్తానాబాద్, అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):** మండల సిఐటియు జనరల్ బాడీ సమావేశం స్థానిక ఐబి గెస్ట్ హౌస్ లో నిర్వహించారు, సమావేశానికి,ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు హాజరై మాట్లాడుతూ, నిరంతరం కార్మిక సమస్యలపై పోరాడే సిఐటియు జిల్లా మహాసభలు నవంబర్ 15, 16 తేదీల్లో రెండు రోజులు పెద్దపల్లి పట్టణంలో నిర్వహిస్తామని, మహాసభల నిర్వహణకు అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సుల్తానాబాద్ సిఐటియు మండల కమిటీని ఎన్నుకున్నారు, మండల కన్వీనర్ గా తాండ్ర అంజయ్య, కమిటీ సభ్యులుగా బ్రహ్మచారి, పూసాల సంపత్,మాతంగి రాజమల్లు, భగవాన్, ప్రశా%శీ%త్, ఆరేపల్లి




సురేష్, ఎండి,మంజూర్, ఆవునూరి కుమార్, పోగుల తిరుపతి, గున్నాల అన్నపూర్ణ, తుడిచెర్ల స్వరూప, నరసింగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# డాక్టర్ అఫీజా ఆధ్వర్యంలో టీబీ ముక్తి భారత్ అభియాన్

**ముస్తాబాద్: అక్టోబర్ 23( ప్రజా జ్యోతి ):** పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముస్తాబాద్ మండల వైద్యాధికారిణి డాక్టర్ అఫీజ ఆధ్వర్యంలో గురువారం రోజున టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ గంభీరావుపేట క్లస్టర్ 60 మంది టీబీ వ్యాధి బాధితులకు ఫుడ్ బాస్కెట్ పంపిణీ




చేశారు . టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకొనట కొరకు సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా .రజిత పిలుపు మేరకు , పీపుల్స్ హాస్పిటల్ ముస్తాబాద్, డా . శంకర్ 60 మంది క్షయ వ్యాధి గ్రస్తులను న్యూట్రీషన్ ఫుడ్ కొరకు 6 నెలలు పాటు దత్తత తీసుకున్నారు. ఇందులో ప్రతి నెల 600/- విలువ గల బియ్యం, పప్పు, నూనె, పల్లి, గ్రుడ్లు , ప్రోటీన్ పౌడర్ లాంటివి ఇవ్వనున్నట్లు డా అఫీజ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారని డా .రజిత. టీబి పిఓ డా అనిత, డా సంపత్, డా రామకృష్ణ, టీబి యూనిట్ సూపర్వైజర్ మహిపాల్ ఎస్ టి ఎస్ టీబి నోడల్ ప్రసాద్ పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడికి పాల్పడ్డ నిందితున్ని కఠినంగా శిక్షించాలి

**-బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం**

**- కోర్టు ముందు న్యాయవాదుల నిరసన**



**వేములవాడ, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి):** ఈ నెల 17న సిరిసిల్ల కోర్టు సీనియర్ న్యాయవాది వరద మారుతిపై జరిగిన దాడిని వేములవాడ బార్ అసోసియేషన్ ఖండించారు. గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు జూనియర్, సీనియర్ కోర్టు విధులు బహిష్కరించి, కోర్టు ప్రధాన ద్వారం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ న్యాయవాదిపై దాడికి పాల్పడిన నిందితుల తరపున న్యాయవాదులు కోర్టులో వకాలాత్ దాఖలు చేయొద్దని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, కమటం అంజయ్య, మాదాసు దేవయ్య, పర్లపెల్లి అంజయ్య, నక్క దివాకర్,నాగుల సంపత్ గౌడ్, గొంటి శంకర్, రేగుల రాజకుమార్, జెట్టి శేఖర్, భీమ మహేష్ బాబు, కనికరపు శ్రీనివాస్, వడ్లకొండ శ్రీకాంత్, యమ తిరుపతి, నేదురి అభిలాష్, గుడిపల్లి మహేష్, ఉల్లెందుల అనిల్, పొత్తూరి జనార్ధన్,వెంకటేష్,మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ,నాయిమా నాసారి, పడిగెల మమత, మొగిలీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలి

### రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్

**మానకొండూర్ అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):**బీసీ రిజర్వేషన్లు 42% అమలు



చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అన్నారు. మానకొండూర్ మండలం నుండి గురువారం నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల నాయకులు రాజ్ భవన్ ముట్టడికి బయలుదేరారు. రాజ్ భవన్ ముట్టడితో రాష్ట్ర ప్రభుత్వ పోలీసులు అడ్డుకున్నారు. మా పిల్లల బంగారు భవిష్యత్తుకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాలని, అమలు చేయని యెడల ఉద్యమాలు ఉగ్రరూపం దాల్చుతామని బీసీ సంఘాల నాయకులు హెచ్చరించారు. రాజ్ భవన్ ముట్టడిలో పాల్గొన్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి, యువజన సమితి అధ్యక్షుడు పెంట అజయ్, కరీంనగర్ ఇంచార్జ్ కార్ల మధుబాబు, బీసీ సంక్షేమ సంఘం మానకొండూరు మండల అధ్యక్షుడు ముక్కెర సతీష్, బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన మేరుగు సుగుణమ్మ ఇటీవల గుండె పోటుతో మరణించిగా గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సుగుణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, వార్త పత్రిక సీనియర్ జర్నలిస్టు మేరుగు యాదగిరి, మెరుగు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, చిలుక సతీష్, వేగోలం అబ్బయ్య గౌడ్, ముస్త్యాల రవీందర్, డి. రాజయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, అంతటి సంతోష్ పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అదనపు కలెక్టర్

**కాల్వ శ్రీరాంపూర్ అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సమీపంలో గల మక్కజొన్నకొనుగోలు కేంద్రాన్ని, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అదనపు కలెక్టర్ వేనులతో కలిసి, గురువారం రోజున ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ సర్పంచ్లు మాదాసి సతీష్ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ



**మానకొండూర్ అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** మానకొండూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామంలో గురువారం ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ జిస్స మారియ ఉచిత కొట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ జిస్స మారియ మాట్లాడుతూమహిళలుఆర్థికాభివృద్ధిసాధించాలనికోరుకుంటున్నాను.మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలుగుతారు. మహిళా శక్తి చాలా గొప్పది. మహిళలు బాగుంటే ఆ కుటుంబం బగుంటుంది. బాగా కష్టపడి ఇష్టంతో క్రమ శిక్షణతో కుట్టు శిక్షణ నేర్చుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమములో సంస్థ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ సిస్టర్ దీప్తి,సిస్టర్ ఎలైసా,సంస్థ ప్రతినిధులు మద్రి మల్లేశం,నరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్రవంతి,రూప, రమేష్,మౌనిక, సి.ఏ రేణుక,అనూష సుమారు70 మంది మహిళలు పాల్గొన్నారు.

# డంప్ యార్డ్ ను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 23( ప్రజాజ్యోతి):** స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డంపు యార్డులో చెత్తను నిలపాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కు చెందిన డంపు యార్డును గురువారం రోజు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులతో కలిసి సందర్శించారు. డంపు యార్డు ప్రాంతం మొత్తం పర్యటించి తనిఖీ చేసి పరిశీలించారు. చెత్తను డంపు చేసేందుకు స్థలం లేదని వాహనదారులు ఎక్కడ పడితే అక్కడ డంపు చేయడంతో... స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారనే నేపథ్యంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ డంపింగ్ యార్డులో చెత్తను వేసేందుకు అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. వాహనాల్లో వచ్చే చెత్తను గేటు సమీపంలో వేయకుండ దూర ప్రాంతంలో వేసేందుకు తగిన చర్యలు తీస్కోవాలని ఆదేశిస్తూ డంపు యార్డు లో చేపట్టాల్సిన కార్యక్రమాల పై ఇంజనీరింగ్, సానిటేషన్ అధికారులకు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ డంపింగ్ యార్డులో చెత్తను ఒక పద్ధతి ప్రకారం డంపు చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. గుట్టలు గుట్టలుగా పేరుకు పోయిన ఎత్తు పల్లాలను చదును చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డుకు వచ్చే చెత్త వాహనాలు లోపలి వరకు వెల్లేలా చక్కటి రోడ్ల పార్మెషన్ చేయాలన్నారు. ప్రతి రోజు చెత్త వాహనాలు డంపు యార్డు కు వచ్చే సమయంలో ప్రత్యేకంగా ఒక వ్యక్తిని నియమించి వాహనాలు లోపలికి వెళ్లి క్రమపద్ధతిలో చెత్తను డంపు చేసేలా చర్యలు తీసుకోవాలని పారిశుధ్య అధికారులను ఆదేశించారు. డంపు యార్డులో బ్లాక్ లను ఏర్పాటు చేసి బ్లాక్ వారిగా వహనాలలో వచ్చే చెత్తను డంపు చేయించాలని అధికారులను ఆదేశించారు. డంపు యార్డు లో వేసే చెత్త ద్వారా స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీస్కోవాలని కోరారు. డంపు యార్డు ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రక్షాలన చేసేందుకు చర్యలు తీస్కోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, డీఈ లచ్చిరెడ్డి, ఎంహెచ్ ఓ సుమన్ పారిశుధ్యం, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# దాతలు ఇచ్చే రక్తంతో ఎంతో మంది ప్రాణాలకు భరోసా

## పోలీసు మెగా రక్తదాన శిబిరంలో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్



**మంథని, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** లిరక్తదాన శిబిరాల్లో దాతలు ఇచ్చే రక్తం ఎంతోమంది ఆపదలో రక్తం అవసరమైన వారి ప్రాణాలకు భరోసా లభిస్తుందని పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని మంథని సర్కిల్ పోలీసు ల ఆధ్వర్యంలో గురువారం మంథని పోలీస్ స్టేషన్ లో రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ లు సంయుక్తంగా చేపట్టిన మెగా రక్తదాన శిబిరాన్ని డీసీపీ కరుణాకర్ ప్రారంభించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వారికి దాతలు స్వచ్ఛందంగా ఇచ్చిన రక్తం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ప్రసవ సమయంలో తీవ్ర రక్తస్రావం జరిగి మహిళలు చనిపోతున్నారని, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోల్పోయి సకాలంలో రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. రక్తదానం చేసినవారు ప్రాణదాతలుగా నిలుస్తారని అన్నారు. మానవసేవలో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశామని, దాదాపు నాలుగు వందల మందికి పైగా దాతలు రక్తం ఇచ్చి విజయవంతం చేయడం అభినందనీయమని డీసీపీ అన్నారు. గోదావరిఖని ఏసీపీ రమేష్ అన్నారు. మెగా రక్తదాన శిబిరంలో మంథని సీఐ బి. రాజు, ఎస్సై 2 సాగర్, ముత్తారం ఎస్సై రవి కుమార్, ఏఎస్సైలు సుదర్శన్, మల్లయ్య, కానిస్టేబుళ్లు దుబాసి రమేష్, రత్నం సురేందర్, అనిల్, రైటర్ నర్సయ్య, హెచ్ జీ మురళీ, రక్తదానం చేసిన పోలీసు సిబ్బందిని డీసీపీ కరుణాకర్, ఏసీపీ రమేష్, మంథని ఎస్ఐ దేగ రమేష్ లు అభినందించారు.

# గో రక్షకుడు ప్రశాంత్ పై జరిగిన కాల్పుల్ని ఖండిస్తున్నాం

## భాజపా సిరిసిల్ల శాఖ



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి) :** భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మరియు బిజెపి నాయకుల అరెస్ట్ కు నిరసనగా బీజేపీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన గురువారం అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన వ్యక్తం చేశారు దీపావళి తరువాత గో రక్షకుడైన ప్రశాంత్‌పై జరిగిన కాల్పులు హిందూ సమాజ హృదయాన్ని చీల్చియని ఆ అమానుష చర్యపై బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తోందని భాజప శ్రేణులు తెలిపారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచందర్ రావు నేతృత్వంలో శాంతియుతంగా జరుగుతున్న ర్యాలీని అడ్డుకుని ఆయనతో పాటు బీజేపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను తునాతునకలు చేయడమే తెలిపారు ఈ సందర్భంగా భాజపా పట్టిన అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ఘాటుగా స్పందించారు రాష్ట్రంలో హిందువులపై దాడులు జరుగుతున్నాయని గో రక్షకులను కాల్చేస్తున్నారని కానీ ఈ ప్రభుత్వం మాత్రం నోరు మూసుకుని చూస్తోందని ఇది ప్రజాస్వామ్యమా ఇది అణచివేత రాజ్యమా అంటూ తీవ్ర వాక్యాలు చేశారు భాజపా రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ప్రజల న్యాయం కోసం శాంతియుతంగా ర్యాలీ చేయగా, ఆయనను అరెస్టు చేయడం అంటే హిందూ సమాజాన్ని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు కానీ హిందువును భయపెట్టడం అసాధ్యమని అన్నారు గోవును రక్షించే వాడిని కాల్చేస్తున్నారు కానీ గోవును కత్తిపెట్టే వాడికి ప్రభుత్వం గార్డులు ఇస్తోందని ఏద్దెవా ఇది ఎటువంటి ధర్మం అని అన్నారు భారతీయ జనతా పార్టీ భయపడే పార్టీ కాదు.హిందుత్వాన్ని అవమానించే ప్రతి ప్రయత్నానికి రోడ్డుమీదే సమాధానం చెబుతామని హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రతి కుట్రను బీజేపీ జాతీయ స్థాయిలో బట్టబయలు చేస్తుందని తెలిపారు.సిరిసిల్ల నుంచి హిందూ స్వాభిమాన జ్వాల మళ్లీ వెలుగుతుందని. కాషాయ పతాకం ఎగరడం పాపం కాదు, గర్వమని అన్నారు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉన్నట్టా లేనట్టా ఈ గవర్నమెంట్లో గన్ కల్చర్ మొదలైందని అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడెపు రవీందర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్ గూడూరి భాస్కర్,మహిళా మోర్చా నాయకురాలు వేముల వైశాలి , శ్రీహరి అంకారావు రాజు శ్రీధర్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీహరి అంకారావు రాజు శ్రీధర్మెరుగు శ్రీనివాస్ నరేష్, భాగయ్య, పట్టణ అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్సూరం వినయ్, కోడం రవి, విష్ణు, దేవరాజు, శేఖర్, గాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం


## మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య



**కొనరావుపేట:అక్టోబర్.23(ప్రజా జ్యోతి):** రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు కొనరావుపేట మండలం నిజామాబాద్ ఎగ్లాస్పూర్ శివగలపల్లి గ్రామాలలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్య కొనుగోలు కేంద్రాలను కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు ప్రజా ప్రభుత్వంలో రైతులకు నాణ్యమైన విద్యుత్ తో పాటు ఎరువులు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు అలాగే సన్నాలు పండించే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరలక్ష్మి ప్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల పెల్లి ప్రభాకర్ జిల్లా నాయకులు గొట్టే రుక్మిణి మాందాల లింబయ్య సాసాల మల్లారెడ్డి ప్రభాకర్ రెడ్డి కరీంనగర్ రమేష్ కర్రోళ్ల భాస్కరు రాస రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు కల్పించండి

**చీఫ్ మెడికల్ ఆఫీసర్ కు ఏఐటియుసి వినతి**



**గోదావరిఖని , అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):** సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంస్థ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు .గురువారం ఆయన కొత్తగూడెంసింగరేణిప్రధానఆసుపత్రినిసందర్శించారు.అనంతరం సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ ను కలిసి సింగరేణి ఆసుపత్రుల్లో జరుగుతున్న పరిణామాలను వివరించారు.సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన వైద్యసేవలు అందక కార్మికులు, వారి కుటుంబాలు,రిటైర్డ్ఉద్యోగులుఅనేకఅవస్థలుపడుతున్నారని,వెంటనే యాజమాన్యం అన్ని రకాల మెడిసిన్స్ తో పాటు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇటీవల గోదావరిఖని,మణుగూరు లో జరిగిన సంఘటనలకు కారకులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సింగరేణి ప్రధాన ఆసుపత్రితో పాటు అన్ని ఏరియా ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్ లు,గైనకాలజిస్ట్ లు,పిల్లల డాక్టర్ లు, రేడియాలజిస్టులు,టెక్నీషియన్స్ లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,రోగ నిర్ధారణ చేసే పరికరాలైన బి.పి మిషన్లు,ఈ.సి.జి, టూడి ఏకో,స్కానింగ్,సి.టి,ఎం.ఆర్.ఐ మిషను లను అందుబాటులో ఉంచాలని,కొన్ని ఏరియా హాస్పిటల్ లో విలువైన వైద్య పరికరాలు ఉన్నప్పటికీ వాటిని నిర్వహించేందుకు సరైన టెక్నీషియన్స్,రేడియాలజిస్టులు లేక లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన విలువైన వైద్య పరికరాలు మూలన పడిఉన్నాయని,గోదావరిఖనిలోఈపరిస్థితినెలకొందన్నారు.కార్మికుల ఆరోగ్యం విషయంలో యాజమాన్యం రాజీ పడకుండా అవసరమైతే కార్పొరేట్ హాస్పిటల్స్ కు పంపించి మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు.కొన్ని నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని,చాలా మంది కార్మికులు తీవ్ర అనారోగ్యానికి గురవడం వల్ల వారు విధులు నిర్వహించక అనేక అవస్థలు పడుతున్నారని వాపోయారు.వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆసుపత్రుల్లో డాక్టర్ లు దురుసుగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఉత్పత్తి దాహంతో కార్మికుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయొద్దని,వారు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుందన్నారు. రాజ్ కుమార్ వెంట ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ ఉన్నారు.

# ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాల్లో ఉండాలి

**-పేద గర్భిణీ, పిల్లలను దత్తత తీసుకోవాలి, పౌష్టికాహారం అందించాలి**

**-సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేయించాలి-సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్**

**-సెర్ప్ ఉద్యోగులతో సమీక్ష-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధిఅక్టోబర్ -23 (ప్రజా జ్యోతి ):** జిల్లాలోని ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాలో సభ్యురాలుగా ఉండాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. జిల్లాలోని సెర్ప్ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా పలువురికి పోషకాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో మాట్లాడారు. సెర్ప్ ప్రతిజ్ఞ ప్రకారం అందుకున్న విజయాన్ని అందరికీ పంచుదాము అనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద పేద మహిళలను ఆర్థికంగా ఉన్నత స్థానాలకు తీసుకెళ్లనేదే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోని పేద మహిళలు మహిళా స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని, వారికి బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించి ఆర్థికంగా ఎదిగేలా మద్దతు ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఎస్ హెచ్ జీలకు భవనాలు ఉండాలని, సభ్యులందరూ అక్షరాభ్యాసం పూర్తి చేయాలని, వృద్ధ మహిళల, దివ్యాంగుల, కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్, సోలార్ పవర్ యూనిట్, మండలానికి ఒక ఆర్టీసీ బస్సు ఇప్పించేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో పేద గర్భిణీలు, పోషకాహార లోపం ఉన్న పిల్లలను దత్తత తీసుకుని వారికి పోషకాహారం అందించాలని పిలుపు ఇచ్చారు. ఎస్ హెచ్ జీలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేలా చూడాలని ఆదేశించారు. దీంతో మిగతా వారికి బ్యాంకుల నుంచి రుణాలు ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రుణాల రికవరీలో జిల్లా రాష్ట్రంలోనే ముందు స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. రానున్న ఉగాదిలోగా జిల్లాలోని మహిళలందరూ కనీసం చదువుకొని తమ బ్యాంకు ఇతర అన్ని కార్యకలాపాలు పూర్తి చేసుకునేలా తీర్చిదిద్దాలని పిలుపు ఇచ్చారు. ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యురాలుగా చేరాలని, వారు ఆర్థికంగా ఎదగాలని, విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలోని మహిళా సంఘాలకు 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించామని, పేద ఎస్ హెచ్ జీ సభ్యులు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు ఇప్పటిదాకా ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున మొత్తం రూ. 10 కోట్లు ఇచ్చామని, వీఓ బిల్డింగ్స్ నిర్మాణానికి కృషి చేస్తామని, పెట్రోల్ బంక్, సోలార్ పవర్ యూనిట్ ఇతర పనులు పూర్తి చేస్తామని వివరించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్,డిఆర్ డిఓ శేషాద్రి అడిషనల్ డిఆర్ డిఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు వరి క్షేత్రంలో క్షేత్ర దినోత్సవం



**చొప్పదండి, అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండలం రుక్మాపూర్ ముద్దసాని చంద్రమౌళి వరి క్షేత్రంలో గురువారం క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.రాంప్రసాద్ మాట్లాడుతూ రైతులకు విత్తన ఉత్పత్తి వల్ల కలిగే ప్రయోజనాలను, వరిలో పురుగులు, తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు. శాస్త్రవేత్తలు జి. ఉషారాణి, ఈ. ఉమారాణి మాట్లాడుతూ విత్తనోత్పత్తి క్షేత్రాలు, బెరుకుల తీసివేత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి కవిత, రైతులు పాల్గొన్నారు.

# పిల్ల ల ఉచిత గుండె వైద్య శిబిరం




**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 23( ప్రజాజ్యోతి):** నగరంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గురువారం 0-18 సంవత్సరాల లోపు పిల్లలందరికీ గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి అపోలో హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఉచిత గుండె జబ్బుల వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ తెలిపారు.ఇట్టి శిబిరానికి కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల నుండి ఆర్ బి ఎస్ కె టీముల ద్వారా 76 మంది పిల్లలు హాజరు అయ్యారని ఇందులో 29 మంది పిల్లలకు గుండె శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారని తెలిపారు. వారికి అపోలో హాస్పిటల్ హైదరాబాదులో ఉచితంగా గుండె శస్త్ర చికిత్స నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ వైద్య శిబిరం శుక్రవారం కరీంనగర్ మాత శిశు ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని అందుకు ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 80 మంది పిల్లలు వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు.అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా పోషకాహారం నరావాసకేంద్రాన్ని, ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ని సందర్శించి అక్కడికి వచ్చిన చికిత్సకు వచ్చిన పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు.పలు రికార్డులను తనిఖీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ , జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాజిద, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రాజగోపాల్ రావు, జి జి హెచ్ సూపరింటెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ నవీన, డిపిఓ స్వామి, డైస్ పీడియాట్రిషన్ డాక్టర్ పవిత రెడ్డి, మేనేజర్ జ్యోతి మరియు అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అమూల్ గుప్తపీడియాట్రిక్-కార్డియాలజిస్ట్, డాక్టర్ సునీల్ కుమార్ సేన్ సిటి-సర్జన్, వారి బృందము డైస్ స్టాఫ్, ఆర్ బి ఎస్ కే మొబైల్ హెల్త్ టీమ్స్ స్టాఫ్, మాత శిశు కేంద్ర స్టాఫ్ పాల్గొన్నారు.

# ఎస్సీ వెల్ఫేర్ పాఠశాలలో అవగాహన



**తంగళ్ళపల్లి,అక్టోబర్ 23:(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో నీ ఎస్సీ వెల్ఫేర్ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారి హక్కులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలపై వివరించారు.తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న వినూత్న సంక్షేమ పథకాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే బాలల హక్కులు, వారికి లభిస్తున్న పథకాలు, డ్రగ్స్ వాడకంతో కలిగే దుష్ప్రభావాలు ,కుటుంబ, సామాజిక, ఆర్థిక పరంగా వాటి ప్రభావం గురించి కూడా విపులంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం ,ప్రిన్సిపల్ పద్మ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కోఆర్డినేటర్ రోజా, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ ప్రవంతి, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా క్రీడలో సత్తాచాటిన సరస్వతి విద్యార్థి



**రామడుగు,అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి ):** ఎస్జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్-17 హ్యాండ్ బాల్ క్రీడలో రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్ విద్యార్థి గంధం విక్కీ సత్తాచాటినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు.రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లిలో బుధవారం జరిగిన పోటీల్లో కరీంనగర్ జట్టు తరఫున ఆడి రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు.గురువారం స్కూల్లో జరిగిన కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, పీఈటీ సాయికృష్ణ విక్కీని అభినందించారు.

## పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 23,ప్రజాజ్యోతి:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం పోలీసు పరేడ్ గ్రౌండ్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించామని. ముఖ్యంగా,డాగ్ స్క్వాడ్ (పోలీసు జాగిలాలు), ఆయుధాలు,అన్ని రకాల తుపాకులు,అల్లర్ల నియంత్రణకు వినియోగించే స్మోక్ గన్,షెల్స్, బాంబు నిర్వీర్య విభాగం యొక్క పని విధానాన్ని వివరించినట్లు తెలిపారు.అలాగే, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, పోలీసులు వినియోగించే కమాండ్ కంట్రోల్ వాహనం, అల్లరిమూకలను చెదరగొట్టేందుకు వినియోగించే స్మోక్ షెల్స్ ను పేల్చేందుకు వీలుగా వుండే వజ్ర వాహనంతో పాటు ప్రదర్శనలో పెట్టినట్లు పేర్కొన్నారు,షీ టీం, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, యాంటీ నార్కోటిక్ సెల్, ట్రాఫిక్ విభాగానికి సంబంధించిన స్టాల్స్‌ను . సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలు తెలిపే స్టాల్‌ను విద్యార్థులు ఆసక్తిగా సందర్శించారని తెలిపారు, ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఊరు" బతుకు" పొమ్మంది-కాడు రమ్మంది

**గల్ఫ్ లో శ్రీకాంత్ గౌడ్ మృతి గ్రామంలో విషాదం**

**ఉపాధి కోసం వెళ్లి శవ పేటిక లో తిరిగి వచ్చాడు**

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 2 3 ( ప్రజా జ్యోతి ):**ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆకుల శ్రీకాంత్ గౌడ్ గల్ఫ్ దేశంలో మస్కట్ లో విచారకరమైన విచారకరమైన సంఘటన చోటు చేసుకుంది .ఈనెల 19న తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన వార్త పాఠకులకు తెలిసింది .ఒక్కగానొక్క కుమారుడు మరణ వార్త తల్లిదండ్రులకు ఆవేదన మిగిల్చింది .ఈరోజు ఉదయం 10:30 కి ప్రాంతంలో మస్కట్ నుంచి శ్రీకాంత్ మృతదేహం గొల్ల పెల్లి చేరింది .స్వగ్రామంలో కులస్తులు ,బంధువులు ,మిత్రులతో దుఃఖంతో 11:30 లో



అంతిమయాత్ర నిర్వహించి తండ్రి అంజా గౌడ్ కన్నీటి పర్వతం మధ్య కొడుకు చితికి నిప్పు పెట్టడం తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. ఆకుల అంజా గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ తీగల ప్రకాష్ గౌడ్ ఆకుల మురళీమోహన్ కొండ అంజయ్య గౌడ్ గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ను కలిసిన వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 23( ప్రజాజ్యోతి):**కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తు మల్లేష్ రాజేందర్రావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై రాజేందర్ రావు చర్చించారు. రాజేందర్ రావు వెంట కాంగ్రెస్ నాయకుడు అనంతుల రమేష్ ఉన్నారు.



## వ్యాస రచన పోటీలతో డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన

**- వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం**

**వేములవాడ, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాల లో 6 నుండి 10 తరగతి వరకు విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్బంగా ఎస్ఐ వెంకట్రాజం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూకలమర్రిని సందర్శించి వ్యాస రచన నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు డ్రగ్స్, మెనెజ్ రోల్ ఆఫ్ పోలీస్ ఇన్ ప్రివెన్షన్ అండ్ హౌ స్టూడెంట్స్ కన్ స్టే అవే ఫ్రం డ్రగ్స్ అనే అంశం పై వ్యాస రచన నిర్వహించడం జరిగిందని, ఇందులో మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు ఇవ్వటం



జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నూకల మర్రి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల సాధనకు కేంద్ర బిజెపి ప్రభుత్వంపై ఉద్యమించాలి

**రిజర్వేషన్ సాధనకై ఐక్య పోరాటాలు చేపట్టాలి**

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి**




**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పరిచే వరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఉద్యమించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం స్థానికకరీంనగర్ నగరంలోని కృషి భవన్ లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీసీల ద్రోహులు ఎవరనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సమన్వయకర్తగా వ్యవహరించిన అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును,ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటూ ఇంకోవైపు రాష్ట్రంలో బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా పోరాడితేనే బీసీ రిజర్వేషన్లు సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగాజరిగేఈపోరాటంలోబీసీసంఘాలు,అభ్యుదయవాదులు,ప్రజాతంత్రవాదులుభాగస్వాములు కావాలని కోరారు.అసెంబ్లీలో ఏకగ్రీవంగా చట్టం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ ఆరు మాసాలు గడిచినప్పటికీ ఎటు తేల్చకుండా ఉండడంతో మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించి గవర్నర్‌కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని గుర్తు చేశారు.దీంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసిందన్నారు.ఆ జీవోపై హైకోర్టు స్టే విధించిందని చెప్పారు. ఆ స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్‌ను తిరస్కరించిందని వివరించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందనీ, బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఆ పార్టీపైనే ఉందని అన్నారు.రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలున్నారన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని బీజేపీ ప్రజాప్రతినిధులు అడుగుతారా? అని ప్రశ్నించారు. బీసీ జేఏసీ నేతలు ఆలోచించాలనీ, కేంద్రం తీరుకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలనీ, కేంద్రంపై పోరాడాలని సూచించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే అనేవ%శ్రీ% విషయాన్ని అందరూ గుర్తించాలని జోజి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూబీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమైన బీజేపీ పార్టీని ఎక్కడికక్కడ ప్రజల్లో ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమాలు నిర్వహించాలన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రంపై పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.అఖిలపక్షం సహకారంతో ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించాలని కోరారు. ప్రజాతంత్ర వాదులు,అభ్యుదయ సంఘాలు, బీసీ సంఘాలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమైన బిజెపిని గ్రామ గ్రామాన ఎండగట్టాలన్నారు.రాబోయే ఎన్నికల్లో బిజెపి రాజకీయ సమాధి చేయాలన్నారు. రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ పార్లమెంట్లో చట్టం చేసి రాజ్యాంగ సవరణ చేస్తే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు.50 శాతం పరిమితి ఎత్తేస్తే రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాల్సిన అవసరం కూడా ఉండదన్నారు.మతోన్మాద, రాజ్యాంగ వ్యతిరేక, బీసీ వ్యతిరేక పార్టీ బిజెపినే అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శిమిల్కూరివాసుదేవరెడ్డి,ఏఐఎస్బి కేంద్ర కమిటీ సభ్యుడు కె తేజ్ దీప్ రెడ్డి, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. పద్మాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పురమల శ్రీనివాస్,బీఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, టీజేఎస్ ప్రతినిధి కర్రీ సతీష్ యాదవ్,బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆది మల్లేశం పటేల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాణి, బీసీ సంఘం మహిళా నాయకురాలు గందె కల్పన, గంగిపల్లి అరుణ, భాగ్యలక్ష్మి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కోనేటి నాగరాణి, కుల సంఘాల జేఏసీ చైర్మన్ జిఎస్ ఆనంద్ గౌడ సంఘం నాయకులు గుడిశాల రమేష్ గౌడ్, మంద వెంకన్న గౌడ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్,సిపిఎం నాయకులు జి. సత్యం, అరవింద్, వినయ్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు, సత్యారావు శ్రీనివాస్, వివిధ పార్టీ నాయకులు తిరుపతి భానుచందర్ మహేష్ నాగరాజ్ గంగిపల్లి సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ లో ఉద్రిక్తత, ఇసుక తరలింపుపై రైతుల ఆందోళన

### మూల వాగు నుండి ఇసుక రవాణా నిలిపివేత. ఇతర గ్రామాల ట్రాక్టర్లు రావడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన రైతులు

**కోనరావుపేట: అక్టోబర్.23(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట మండలం ?కొండాపూర్ గ్రామ పరిధిలోని మూల వాగు నుండి స్థానిక తాహసిల్దార్ అనుమతితో ఇసుక రవాణా జరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇసుక తరలింపు అనుమతులు ఉండడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో ట్రాక్టర్లు కొండాపూర్ వాగుకు చేరుకుంటున్నాయి. దీంతో స్థానిక రైతులు,గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ట్రాక్టర్లను అడ్డుకుని ఆందోళన చేపట్టారు.? ?ఇతర గ్రామాల నుండి ఇసుక ట్రాక్టర్లు అధిక సంఖ్యలో వచ్చి ఇసుకను తరలించడం వలన కొండాపూర్ గ్రామ భూగర్భ జలాలు, గ్రామానికి నీటి సరఫరా చేసే నల్లల బావి త్వరగా అడుగంటిపోతాయని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో భవిష్యత్తులో పంటలకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడతామని ఆవేదన చెందారు. ?తాహసిల్దార్ కార్యాలయం జారీ చేసిన ఇసుక అనుమతులను కేవలం కొండాపూర్ గ్రామస్థులకు మాత్రమే




పరిమితం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇతర గ్రామాల వారికి అనుమతులు ఇవ్వడం ఆపివేసి, గ్రామ భూగర్భ జలాలను కాపాడాలని వారు కోరారు. ఇసుక తరలింపు జరుగుతున్న చోట ట్రాక్టర్లను అడ్డుకుని నిరసన తెలిపారు. పరిస్థితి అదుపులోకి రావడానికి రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరుపుతున్నారు.

### చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన

# ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

**కాల్వ శ్రీరాంపూర్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి తల్లి రామిడి రాధమ్మ ఇటీవల మృతి చెందింది, మృతురాలి కుటుంబాన్ని, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, గురువారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు, ఈయన వెంట గ్రంథాలయ జిల్లా చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి



టెంకం శివరామకృష్ణ, మాజీ ఎంపీటీసీ పోచల సదానందం గౌడ్, మాజీ సర్పంచ్లు మాదాసి సతీష్ ఆ రెల్లి సుజాత రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు

**మంథని, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):**
మంథని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో హాజరైన మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయులలో మంథని లక్ష్మణ్, అసంపల్లి స్వామి రక్తదానం చేశారు. అనంతరం పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ చేతుల మీదుగా పాత్రికేయులు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ



సందర్భంగా డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ రక్తదానం చేసిన పాత్రికేయులను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు రామడుగు శ్రీనివాస్, సుభాన్, ఆకుల వేణు, ఆకుల రాజు, మాదాసి శ్రావణ్ కుమార్, పాల్గొన్నారు.

# సమాజ రక్షణలో పోలీసుల పాత్ర కీలకం

### అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 23,ప్రజాజ్యోతి:**
సమాజ రక్షణ,అంతర్గత భద్రతలో పోలీసుల పాత్ర కీలకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి అన్నారు,ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గురువారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించగా తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం విద్యార్థులకు ఆయుధాలు,పోలీస్ చట్టాలు,సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ పరికరాలు, ట్రాఫిక్ సేఫ్టీ, సైబర్ భద్రత వంటి అంశాలపై సవివరంగా వివరించి మార్గదర్శనం చేశారన్నారు.పోలీసు అధికారులు వారికి పోలీస్ విధులు,సైబర్ నేరాలు,గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలు,ట్రాఫిక్ నియమాలు,భరోసా,షీ టీమ్, సెక్యూరిటీ,ఆంటీ నార్కోటిక్ డ్రగ్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ తదితర అంశాలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,అధ్యాపక బృందం,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చౌక్ లో బిజెపి శ్రేణుల ఆందోళన

### రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):**
గోరక్షకుడు సోను (ప్రశాంత్ ) పై ఎంఐఎం దుండగులు తుపాకీతో జరిపిన కాల్పులను నిరసిస్తూ , బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అక్రమ అరెస్టును ఖండిస్తూ కరీంనగర్ బిజెపి శ్రేణులు తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి,రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇట్టి ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో గన్ కల్చర్ ను ప్రోత్సహిస్తుందన్నారు. రౌడీ షీటర్లకు లైసెన్స్ ఇచ్చి , గుండాయిజం ను ప్రోత్సహించే దిశలో కాంగ్రెస్ సర్కార్ ఉన్నట్లు స్పష్టంగా కళ్ళముందే కనిపిస్తుందన్నారు. ముఖ్యంగా గోవులను అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకున్న గోరక్షకుడు సోను పై ఎంఐఎం గుండాలు తుపాకీతో కాల్పులు జరపడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎంఐఎం గుండాల అరాచకాలు , అక్రమ గో మాంసం రవాణా, మాఫియా దౌర్జన్యాలు పెరిగిపోయయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా మారిందని ఆయన ఘాటుగా విమర్శించారు. గోరక్షకుడు పై కాల్పులు చేసిన వ్యక్తి ఓల్డ్ సిటీకి చెందిన ఇబ్రహీం అని తెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహిస్తుందని ఆయన మండిపడ్డారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, గుగ్గిలపు రమేష్ , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , కొట్టే మురళీకృష్ణ , జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి , దండు కొమురయ్య , బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ, కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్, రాపర్తి ప్రసాద్ , అనుప్, లెక్కల వేణుగోపాల్ , మహిళా నాయకురాలు మామిడి చైతన్య , గాజుల స్వప్న , నాయకులు లడ్డు ముందడ, రాజు, సురేష్, వాసు లతో పాటు కరీంనగర్ పట్టణ జోన్ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు , వివిధ మోర్చాల బాధ్యులు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 23,ప్రజాజ్యోతి:**
అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 2 ట్రాక్టర్‌లను గురువారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు,సిఐ తెలిపిన వివరాలు ప్రకారం గురువారం బొమ్మకల్ గ్రామా శివారు లోను వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బొమ్మకల్ కు చెందిన నేరెళ్ల శ్రీనివాస్(45),బండారి అరవింద్(22)ల పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు,ఇసుక అక్రమ రవాణా చేస్తూ రెండవసారి సైతం పట్టుబడినట్లయితే ట్రాక్టర్లు సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేస్తామని వారిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు,

## జిల్లాస్థాయివాలీబాల్ లో ప్రతిభ కబర్చిన విద్యార్థులు

**అభినందించిన మండల విద్యాధికారి**



ఇల్లందకుంట,అక్టోబర్23 ( ప్రజాజ్యోతి ): కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన ఎస్జీఎఫ్ అండర్ 14 బాలుర వాలీబాల్ పోటీలలో ఇల్లందకుంట మండల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచారని ఇల్లందకుంట మండల ఎస్జీఎఫ్ సెక్రటరీ సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అండర్ 14 బాలుర వాలీబాల్ క్రీడాపోటీలలో ఇల్లందకుంట మండలం సిరిసేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కి చెందిన కర్రె వినయ్, రెడ్డి రాంచరణ్, రేనుకుంట్ల జశ్వంత్, సిద్దు ఇల్లందకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల రితీశ్, అకీర్ నందన్,రితీశ్ పాల్గొని ప్రతిభ కనబర్చని అన్నారు.. ప్రతిభ కనబర్చన విద్యార్థులను మండల విద్యాధికారి రాములు నాయక్, పిఇటి ఉమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## అమరుడు హెూంగార్డ్ కుటుంబాన్ని పరామర్శించిన పోలీసులు

**ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్**



ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి ):ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని హెూంగార్డ్ ముప్పవరం శ్రీనివాసరావు 1988లో అప్పటి పీపుల్స్ వార్ పార్టీ,(మావోయిస్టులు )ఎల్లారెడ్డి పేట గాంధీ విగ్రహం వద్ద హత్య చేశారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ గీత మహేష్ బాబా సాహెబ్ ఆదేశాల మేరకు హెూంగార్డ్ శ్రీనివాసరావు కుటుంబాన్ని ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ సాయంత్రం కుటుంబాన్ని పరామర్శించి .మీరు మా కుటుంబ సభ్యులే మాతో మీకు ఎలాంటి అవసరం ఉన్న మా పోలీస్ శాఖ మీకు అండగా ఉంటుందని అన్నారు. అనంతరం పండ్లు అందజేశారు. స్థానిక ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి పోలీసులు వారు వెంట ఉన్నారు.

## సెల్ టవర్ నుండి దూకి యువకుడు ఆత్మహత్య

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



కోనరావుపేట: అక్టోబర్.23(ప్రజాజ్యోతి): దావత్ కు పిలిచి అవమానించినందుకు ఓ యువకుడు సెల్ టవర్ నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన గుమ్మడి బాబు (29) ఇటీవల గల్ఫ్ వెళ్లి ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో బుధవారం గ్రామానికి చెందిన కూలేరు శీను అనే వ్యక్తి దావత్ ఇస్తున్నాను అనడంతో అతనితో కలిసి వెళ్లాడు. దావత్ చేసుకుంటున్న సమయంలో అక్కడున్న పలువురు బాబునీ నీ దగ్గర ఏముందిరా, నీకు భూమి లేదు జాగలేదు ఇంకా ఎందుకు ఉన్నావురా అని అవమానించడంతో అదే రోజు రాత్రి 8:30 గంటలకు బాబు ఇంటి వద్ద గల ఎయిర్టెల్ టవర్ ఎక్కి తన భార్య చూస్తుండగా సెల్ టవర్ పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య ప్రవళిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కొనుగోలు కేంద్రాలలో కనీస మద్దతు ధర**

**కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 23: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. అని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. గురువారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో డి.సి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. 14 శాతం తేమతో 2400 రూపాయలు మొక్కజొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వము ఈ రాష్ట్రంలో 22 నెలల కాలంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు, సన్న వడ్లకు బోనస్ ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. గత వేసంగి, ప్రస్తుత వర్షాకాలం పంటలకు ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వబోతుంది అన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. ఈ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నారు. త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతినిత్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకొస్తున్నారు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో గత పాలకులు రైతుల దగ్గర క్వింటాలు వడ్లకు 10 కిలోల పైన తరుగు పెట్టి వారి నడ్డివిరిచారని అన్నారు. మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను శాసనసభ్యుడుగా ఎన్నికైన తర్వాత పెద్దపల్లి నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా చేసి రైతన్నలకు మేలు చేశామని ప్రజలకు గుర్తు చేశారు.తదుపరి వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో వరి పంటకు మద్దతు ధర పట్టిక పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,డీఎంఓ శ్రీకాంత్ ప్రవీణ్ మార్కెట్ చైర్మన్లు మాజీ ఎంపీపీ గోపగాని సరయ్య గౌడ్, గజనవేన సదయ్య మరియు సింగిల్ విండో చైర్మన్లు , మార్కెట్ డైరెక్టర్లు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా ప్రజలను చైతన్య పరచాలి

**-రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ**



గోదావరిఖని , అక్టోబర్ 23(ప్రజా జ్యోతి): భూగర్భ జల సంరక్షణలో భాగంగా ఇంటింటా ఇంకుడు గుంత నిర్మించుకునేలా ప్రజలను చైతన్య పరచాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణశ్రీ విజ్ఞప్తి చేశారు.రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో వార్డు అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం జల శక్తి అభియాన్ లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో డిసెంబర్ 31 నాటికి పది వేల ఇంకుడు గుంతలు నిర్మించడం లక్ష్యం గా పెట్టుకున్నట్లు తెలిపారు.ఈ లక్ష్య సాధనలో వార్డు అధికారులు తమ సహాయకులు,ఆర్ పి ల సహకారంతో ఇంటింటా సర్వే చేసి ఇంకుడు గుంతలు ఉన్న ఇళ్ల వివరాలు,లేని వివరాలతో పాటు,ఆ ఇంట్లో నిర్మించడానికి అవకాశం ఉందా లేదా అనే సమాచారం ఈ నెలాఖరు లోగా సేకరించి ఇవ్వాలని ఆదేశించారు.అవకాశం ఉన్న చోట కార్పొరేషన్ ద్వారా ఇంకుడు నిర్మిస్తామన్నారు.ఇంకుడు గుంత స్వయంగా నిర్మించుకోవడానికి యజమాని ముందుకు వస్తే ఆస్తి పన్నులో పది శాతం రాయితీకి కూడాఅర్హులవుతారనిప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.నల్లా కనెక్షన్ వివరాలు అమృతం యాప్ లో నమోదు చేయాలని అన్నారు.పైలట్ ప్రాజెక్ట్ కింద ఎన్ టి పి సి హెలిపాడ్ ట్యాంక్ పరిధిలో త్వరలో 24 గంటల మంచి నీరు అందించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,పిఉంగ్ ఇంజనీర్ గురువీర,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్,సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు,అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఎ సి పి శ్రీహరి,ఆర్ ఓ ఆంజనేయులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులు

**- అమరుల త్యాగాలు మరువలేనివి**

**- మల్లాపూర్ ఎస్ ఐ రాజు**




**మల్లాపూర్ అక్టోబర్ 23,ప్రజాజ్యోతి:** పోలీసుల త్యాగం మరువలేనిదని మల్లాపూర్ ఎస్ ఐ రాజు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని భరతమాత కూడలి ప్రాంతంలో పోలీసులు,యువత కలిసి పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. పోలీసు అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రాజు మాట్లాడుతూ ప్రజల రక్షణకై శాంతి భద్రతల సంరక్షణకై విధి నిర్వహణలో ఎందరో పోలీసులు అమరులైనారని ఆయన గుర్తు చేశారు. వారి త్యాగం అందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్లు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల టౌన్,అక్టోబర్ 23,ప్రజాజ్యోతి:**జగిత్యాల పట్టణం 38వ వార్డులో 30 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు,37 వ వార్డులో 10 లక్షలతో డ్రైన్ స్లాబ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.38వ వార్డు లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,అనంతరం పెద్దమ్మ తల్లి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,డిఈ ఆనంద్,ఏఈ అనిల్, టీపీఎస్ శ్రీకర్,మాజీ కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్, సంధ్య కిషోర్, మాజీ వైస్ ఎంపీపీ సురేందర్ నాయకులు నకుమల్ల లక్ష్మి నారాయణ, పోతునుక మహేష్ మున్సిపల్ అధికారులు మాజీ కౌన్సిలర్ లు పట్టణ వార్డు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**మల్లాపూర్ అక్టోబర్ 23,ప్రజాజ్యోతి:** మల్లాపూర్ మండలకేంద్రానికి చెందిన జ్యోతి రిపోర్టర్ మోర సతీష్ వాళ్ల బావ బళ్ళు మల్లేశం ఇటీవల హార్ట్ స్ట్రోక్ తో మరణించగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పాలత- నర్సయ్య, డైరెక్టర్ నూతిపెల్లి రాజం, నాయకులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, సిరిపురం రవీందర్, మాట్ల సోమయ్య, బోదాస్ నరసయ్య, బండారి రమేష్, నవతె పుండరీకం, ఉప్పులూటి సురేష్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.



## గంజాయి మొక్కలు పెంచుతున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

**-09 గంజాయి మొక్కలు, 02 సెల్ ఫోన్లు స్వాధీనం**





**కోరుట్ల,అక్టోబర్ 23 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలోని హాజీపూర కాలనీలోని ఎస్కే చాంద్ అనే వ్యక్తికి చెందిన ఖాళీ స్థలంలో తుమ్మ చెట్ల మధ్య ఉత్తరప్రదేశ్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు ఒక ఖాళీ డ్రమ్ములో 09 గంజాయి మొక్కలను పెంచుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు కోరుట్ల ఎస్సై ఎం చిరంజీవి బుధవారం దాడి చేసి ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం మిర్జాపూర్ జిల్లాకు చెందిన భోలా శంకర్ 27 సంవత్సరాలు, కైలాష్ కుమార్ అలియాస్ అప్ప 29 సంవత్సరాలు, సాని అలియాస్ సన్నీ 26 సంవత్సరాలు అనే ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నట్లు సిఐ సురేష్ బాబు తెలిపారు. వారి వద్ద నుండి 90,000 రూపాయల విలువ గల, 09 గంజాయి మొక్కలు, రెండు మొబైల్ ఫోన్లను ఇద్దరు విఆర్ ఏలు, అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమణి సమక్షంలో స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవిలు మాట్లాడుతూ ఎవరైనా గంజాయి పండించినా, అమ్మిన లేదా కొన్నవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## బీర్ పూర్ నీ పర్యాటక ప్రాంతం గా అభివృద్ధి చేస్తా

**-1 కోటి రూపాయల నిధులు మంజూరుకు తన వంతుగా కృషి చేస్తా**

**-దేవాలయాల్లో రాజకీయాలకు స్థానం లేదు-సామాజిక సేవా కార్యక్రమాల తోనే ప్రజల్లో గుర్తింపు**

**-సేవ చేయాలని లక్ష్యం తోనే రాజకీయాల్లోకి వచ్చాను-జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**



**బీర్ పూర్, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి):** బీర్ పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమానికి హాజరై ట్రస్ట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అంతకుముందు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూసామాజిక సేవా తోనే రాజకీయాల్లోకి రావడం జరిగింది.అనునిత్యం ప్రజల్లో ఉండి బీర్ పూర్ మండలం అభివృద్ధికి కృషి చేస్తా. దేవస్థానాల్లో రాజకీయాలకు స్థానం లేదు. రాజకీయాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉన్న నిత్యం సేవ చేస్తా..మన హిందూ మతాన్ని ప్రేమిస్తూ అన్ని మతాలను గౌరవించి అన్నదమ్ముల వలె కలిసి ఉండాలి.మన సంస్కృతి సంప్రదాయాలు ధర్మం కాపాడే బాధ్యత అందరిపైనా ఉంది. కుల మత రాజకీయాల విషయంలో ప్రజలు ఆలోచన చేయాలి.బీర్ పూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం అభివృద్ధికి గతంలో నిధులు మంజూరు చేయటం జరిగింది మరింత అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తా..భక్తులు దాతల సహకారం తీసుకొని ఆలయ అభివృద్ధికి ట్రస్ట్ సభ్యులు కృషి చేయాలని కోరారు.బీర్ పూర్ ను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తా అని, టూరిజం శాఖ మంత్రి తో మాట్లాడి 1 కోటి నిధులు మంజూరుకు కృషి చేస్తానని, పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.తన వంతుగా ఆలయ అభివృద్ధి కి 1 లక్ష విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, ఈవో. శ్రీనివాస్, ఆలయ నూతన ట్రస్టు సభ్యులు చిర్నేని శ్రీనివాస్, యశోద రమేష్, గుమ్మడి రమేష్, పూడూరి గంగమని, చల్లా లక్ష్మణ్, దేవనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్తన్న,ఎనిగంటి సతీష్, చెట్టుపల్లి సత్యనారాయణ,చెన్న గంగాధర్, సామ్రాట్, భీమనాతి లవన్, అల్లెపు సురేందర్, మండల నాయకులు ,తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసి లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కూల్స్, కళాశాల నుండి పాల్గొన్న 91 మంది**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), అక్టోబర్ 23:** పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఆధ్వర్యంలోవిద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ (%జుంయిఖఎ ఔతీఔఅస్త్ర జశీఎజూవీఔఅశీఅ%) ను నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్కూల్స్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఎస్ఐ రమేష్ పర్యవేక్షణలో రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ లో “%ణతీబస్త్రం వీవఖిఎవ: =శీశ్రీవ శీట ۦాశీశ్రీఅఎవ అఅ ۦాతీవజవత్ఔశీఅ ఖఅస ఎశీష హ్‌బసవత్ం ఋఅ హ్‌ఖఎ ాఖఎ టతీశీఎ ణతీబస్త్రం%. (డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు) అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మొత్తం 91 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల లో అవగాహన,సృజనాత్మకత, సామాజిక బాధ్యత పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని, విజేతలకు త్వరలో బహుమతులు అందజేస్తామని సీఐ తెలిపారు.